


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
నవంబరు 2, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-



## సంక్షేమ పథకాల పేరుతో ఓటర్లను ప్రలోభ పెట్టడానికి చూస్తున్న టిఆర్ఎస్

### మునుగోడు ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు

### అభివృద్ధి కోసం బిజెపికి పట్టం కడతారు: బద్దుల మురళీ కృష్ణ యాదవ్

వార్తా మిర్రర్, యాదాద్రి : మునుగోడు ఉప ఎన్నికల్లో ఎవరు ఎన్ని రకాలుగా ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ప్రయత్నించిన మునుగోడు ఓటర్లు బీజేపీ వైపు మొగ్గుచూపుతున్నారని సంస్థాన్ నారాయణపురం బిజెపి మండల నాయకులు బద్దుల మురళీ కృష్ణ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మురళి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ అధికార టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పేరుతో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు చూస్తున్నారని కానీ మునుగోడు ఓటర్లు ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. మునుగోడు అభివృద్ధి కోసం తన పదవిని త్యాగం చేసిన రాజగోపాల్ రెడ్డి వైపె యువత, ప్రజలు ఉన్నారని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా రాజగోపాల్ రెడ్డి అడిగిన చేయని అభివృద్ధి పనులు ఆయన రాజీనామా తర్వాత చేయడంతో పక్క నియోజకవర్గాల ప్రజలు కూడా రాజగోపాల్ రెడ్డి లాగా రాజీనామా చేసి తమ నియోజకవర్గాలను అభివృద్ధి చేయమని ఎమ్మెల్యేలను నిలదిస్తుండటంతో టిఆర్ఎస్కు ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. మును గోడు లో బిజెపి గెలుపుతో రాష్ట్రంలో వెనుకబడిన నియోజకవర్గాల అభివృద్ధికి బీజం వేస్తుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి దృష్టి లో ఉంచుకొని మునుగోడు ప్రజలు బిజెపికి ఓటు వేయాలని కోరారు.

## 30 వేలు కాదు.. 3 వేలే!

- తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న మునుగోడు ఓటర్లు
- ఓటర్ల అంచనాలను అందుకోలేని ప్రధాన పార్టీలు
- ఓట్ల కొనుగోలులో పోటీపడుతున్న టిఆర్ఎస్, బీజేపీ లు
- మునుగోడులో అపహాస్యమైన ప్రజాస్వామ్యం



**(వార్త మిర్రర్ ప్రతినిధి )**

మునుగోడు నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలయ్యింది. ఓట్లను ప్రధాన పార్టీలు బాహాటంగానే కొనుగోలు చేస్తున్నాయి. ఓటుకు మూడు వేల రూపాయల చొప్పున వెచ్చించి, ఓట్ల కొనుగోలు ప్రక్రియను యదేచ్చగా కొనసాగిస్తున్నాయి. అయినా ఎన్నికల కమిషన్ చోద్యం చూస్తోంది. పోలీసుల కనుసన్నల్లోనే ఓట్ల కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### 30 నుంచి 40 వేలు ఇస్తానని చెప్పి మూడు వేలేనా?

మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికలలో ఓటర్ కు 30 వేల రూపాయలు పంపిణీ చేసే అవకాశం ఉందన్న ఊహాగానాల నేపథ్యంలో, మూడు వేల రూపాయలు ఇవ్వడం ఓటర్లు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్క ఓటర్ కు 30 నుంచి 40 వేల రూపాయలు పంపిణీ చేసే అవకాశం ఉందని ప్రధాన పార్టీల నేతలే బాహాటంగా పేర్కొన్న విషయం తెలిసిందే. టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓటుకు 40 వేల రూపాయలు ఇచ్చే అవకాశం ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచార సభల్లో పేర్కొనడంతో హీన పక్షంగా 30 వేల రూపాయలైనా దక్కుతాయని ఓటర్లు అంచనా వేశారు. అయితే అటు టిఆర్ఎస్, ఇటు బిజెపి పార్టీ నాయకత్వం ఓటుకు కేవలం 3 వేల రూపాయలే పంపిణీ చేశారు. దీనితో ఓటర్లు తీవ్ర అసంతృప్తికి గురై, అదేమిటి ఓటుకు 30 వేలు నుంచి 40 వేల రూపాయలు ఇస్తారని అనుకున్నాం... మూడు వేల రూపాయలు ఇస్తున్నారే మిటంటూ, డబ్బులు పంపిణీ చేస్తున్న వ్యక్తులను ప్రశ్నించడం పలుచోట్ల కనిపించింది. ఓటర్ల అంచనాలను అందుకోవడంలో ప్రధాన పార్టీలు విఫలం కావడంతో, ఓటర్లు ఎవరి వైపు మొగ్గు చూపుతారన్నది ఆసక్తికరంగా మారింది.



## ముందు అమేథీలో గెలువు.. రాహుల్ గాంధీపై కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్: తెలంగాణ సీఎం కేసీఆర్ జాతీయ పార్టీ పెట్టడాన్ని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ విమర్శించారు. భారత్ జోడో యాత్రలో పాల్గొంటున్న ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఆ అంశంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో ఇవాళ మంత్రి కేటీఆర్ తన ట్విట్టర్‌లో రియాక్ట్ అయ్యారు. అంతర్జాతీయ నేత రాహుల్ గాంధీ తన స్వంత పార్లమెంట్ నియోజకవర్గం అమేథీలోనే గెలవలేకపోయారని విమర్శించారు. జాతీయ పార్టీ ఆశయాలతో ముందుకు వెళ్తున్న సీఎం కేసీఆర్‌ను విమర్శించే హక్కు రాహుల్‌కు లేదని మంత్రి ఆరోపించారు. ప్రధానమంత్రి కావాలనుకుంటున్న రాహుల్ గాంధీ.. ముందుగా ప్రజల్ని ఒప్పించి స్వంత నియోజకవర్గంలో ఎంపీగా గెలవాలని మంత్రి కేటీఆర్ సెటైర్ వేశారు. 2019లో ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ నుంచి ఎంపీగా పోటీ చేసి రాహుల్ ఓడిపోయిన విషయం తెలిసిందే.



## ఓటర్ కు పార్టీ ఇవ్వమన్నది 5 వేలు... టిఆర్ ఎస్ ఇచ్చింది 3 వేలు

**ఆ రెండు వేలు ఎవరి జేబుల్లోకి వెళ్లినట్టు ?**

**డబ్బులు వెనుకేసుకున్న పంపిణీ చేసిన నేతలు**

**టిఆర్ఎస్ నేతల తీరుపై ఆగ్రహం తో రగిలిపోతున్న సంస్తాన్ ఓటర్లు**

**నేతల తీరు టిఆర్ఎస్ గెలుపు అవకాశాలను దెబ్బతీసే ప్రమాదం**

యాదాద్రి, వార్త మిర్రర్ ప్రతినిధి : ఓట్ల కొనుగోలు కోసం పార్టీ నాయకత్వం ఒక్కొక్కరికి ఐదువేల రూపాయలు పంపిణీ చేయాలని నిర్ణయించింది. అయితే, ఓటర్ చేతికి అందింది మాత్రం మూడువేల రూపాయలే. మిగిలిన రెండు వేల రూపాయలు ఎవరి జేబులోకి వెళ్లినట్టన్న ప్రశ్నకు సమాధానం లేకుండా పోయింది. ఓటర్ల కొనుగోలు కోసం పార్టీ నాయకత్వ కేటాయించిన డబ్బులలో, టిఆర్ ఎస్ పార్టీ నేతలు చేతివాటం ప్రదర్శించినట్లు తెలుస్తోంది. దీనితో ఓటర్లు లబో, దిబో మంటున్నారు. తమకు ఓటుకు 5000 ఇవ్వాలని పార్టీ నాయకత్వం నిర్ణయిస్తే, 3000 రూపాయలు ఇవ్వడంపై ఓటర్లు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. టిఆర్ఎస్ నేతలకు తీరు వల్ల ఆ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయవకాశాలు దెబ్బతినే ప్రమాదం లేకపోలేదు. ఓటరుకు చెందాల్సిన డబ్బులు నాయకులు తింటే మేము టిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కి ఓట్లు ఎలా వేస్తామని ప్రశ్నిస్తున్నారు. ఓటర్లు ఎన్నికల సమయంలో కూడా ద్వితీయ శ్రేణి కార్యకర్తలకు అందాల్సిన డబ్బులను బడా నేతల జేబులోకి వెళ్తే, పార్టీని కష్టపడి గెలిపించాలని కోరుకునే కార్యకర్తలు ఎందరో ఉన్న పార్టీలో హడావిడి చేసేపార్టీ కోసమే పనిచేస్తున్నట్టు నటిస్తూ నేతలు జేబులో నింపుకుంటున్నారు. పార్టీ కోసం ప్రాణమైన ఇస్తామని చెప్పుకునే బ్రోకర్లు పార్టీని నిండా ముంచుతున్నారు. బ్రోకర్ల విషయంలో పార్టీలు జాగ్రత్త పడాలి లేకపోతే, పార్టీ నిండా ముంచుతారు . తస్మత్ జాగ్రత్త. !

## మునుగోడులో కూసుకుంట్లకు కష్ట కాలమే ?

**కారుకు ప్రచారం చేస్తూనే విషప్రచారం చేస్తోన్న సొంత పార్టీ నేతలు ?**

**కూసుకుంట్ల భూకబ్జాలు గురించి ప్రచారం చేస్తున్న టిఆర్ ఎస్ పార్టీ నేతలు**

**కూసుకుంట్ల ఇమేజ్ డ్యామేజేనా?**

**కెసిఆర్ ను చూసి ఓటేయాలనుకున్న ఓటర్లు ..**

**కూసుకుంట్ల భూకబ్జాలు చూసి నిర్ణయం మార్చుకుంటున్నారా??**

**( వార్త మిర్రర్ నిఘా ప్రతినిధి )**



మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి సొంత పార్టీ నేతలే వెన్నుపోటు పొడుస్తున్నారా?, ఒకవైపు పార్టీకి ప్రచారం నిర్వహిస్తూనే... మరొకవైపు పార్టీ అభ్యర్థి ఓటమికి పని గట్టుకొని ప్రచారం చేస్తున్నారా?? అంటే అవుననే ఆ పార్టీ వర్గాల నుంచి సమాధానం వినిపిస్తుంది. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేసిన భూ కబ్జాలను, ఆయన గతం లో సాగించిన రాసలీలలు సొంత పార్టీ నేతలే పని గట్టుకుని ప్రచారం చేస్తున్నట్లు తెలుస్తోంది. మర్రిగూడ, గట్టుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని రాచకొండలో కూసుకుంట్ల సాగించిన భూకబ్జాల గురించి ఆయన వ్యతిరేక వర్గీయులు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నట్లు సమాచారం . ఇక ఆయన పీ ఏ ఉపేందర్ రెడ్డి బూత్ ఇన్చార్జ్ లకు ఇచ్చే డబ్బుల లో ప్రదర్శించిన చేతివాటం గురించి ప్రత్యేకంగా ప్రస్థావిస్తూ , కూసుకుంట్ల ఓటమి లక్ష్యంగా సొంత పార్టీ నేతలే పనిచేస్తున్నారని ఆయన వర్గీయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎన్నికలలో ప్రభాకర్ రెడ్డిని ఓడిస్తే , రానున్న సాధారణ ఎన్నికల్లో తనకే టికెట్ లభిస్తుందని భావిస్తున్న ఒక రాష్ట్రస్థాయి నాయకుడి అనుచరులు ప్రత్యేకించి ఈ ప్రచారాన్ని లోపాయకారిగా చేస్తున్నట్టుగా తెలుస్తోంది. ఉప ఎన్నికల్లోనే తనకే టికెట్ వస్తుందని భావించిన ఆ నాయకుడు, టికెటు ఇక తనకు దక్కదని తెలిసి తీవ్ర నిరాశ, నిస్పృహ లోనయునట్టు సమాచారం. ఉప ఎన్నికలో కూసుకుంట్లను ఓడిస్తే తప్పితే, తనకు రాజకీయ భవిష్యత్తు లేదని భావిస్తోన్న నాయకుడు పని గట్టుకుని కూసుకుంట్లకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

### ప్రచారంలో జై, తరువాత నహి

మునుగోడులో కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి సొంత పార్టీ నేతల విష ప్రచారం చేయడం ఆ పార్టీకి నష్టమేనన్న వాదనలు వినిపిస్తున్నాయి. టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉధృతంగా ప్రచారాలు నిర్వహించి నప్పటికీ, కూసుకుంట్ల వ్యతిరేకులు విష ప్రచారాలు చేస్తున్నట్టు సమాచారం. టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులే తప్పుడు ప్రచారాలు చేస్తే ఓటు కారుకు ఎలా వేయాలనే అయోమయంలో ఓటర్లు ఉన్నట్లు తెలుస్తోంది. రోజంతా కారు గుర్తుకు ఓటేయాలని జనంలో తిరిగిన నేతలు, ప్రచారం ముగిసిన తరువాత అభ్య ర్థిపై వ్యతిరేకత వాక్యాలు చేయడం పరిశీలిస్తే సొంత పార్టీ నేతల కే కూసుకుంట్ల గెలవాలని లేదని స్పష్టం అవుతుందని ప్రజలు అంటున్నారు . సొంత పార్టీ నేతలే వ్యతిరేక ప్రచారం నిర్వహించడంతో, కూసుకుంట్ల గెలుపు అవకాశాలు సన్న గిల్లు తున్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**ఓ ఎమ్మెల్యే అభ్యర్థి రాస లీలల గురించి పనిగట్టుకుని ప్రచారం చేస్తోన్న ప్రత్యర్థులు**

**దీనితో మహిళల ఓట్లు ఆ పార్టీ అభ్యర్థి కి పడే ఛాన్స్ లేదా?**

**ప్రత్యర్థుల ప్రచారానికి ప్రధాన పార్టీ అభ్యర్థి ఉక్కిరి, బిక్కిరి**

**రేపటి సంచికలో..**



## నన్ను మరో 'పాండ్యా'ను చేస్తారేమో

న్యూఢిల్లీ: బీజేపీ మాజీ ఎంపీ సుబ్రమణ్యస్వామి.. మోదీ–షా ద్వయంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను ఆ ఇద్దరూ మరో హరేన్ పాండ్యాను చేయరని ఆశిస్తున్నట్టు ట్వీట్ చేశారు. గోద్రా అల్లర్లకు సంబంధించి అప్పటి గుజరాత్ సీఎం మోదీకి, హోం మంత్రి హరేన్ పాండ్యాకు మధ్య విభేదాలు వచ్చాయి. అనంతర కాలంలో పాండ్యాను దుండగులు కాల్చిచంపారు. ఈ హత్యపై రకరకాల కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే 'హత్య' గురించి తాను మాట్లాడటం లేదని స్వామి వివరణ ఇచ్చారు. కేవలం పక్కన పెట్టడం గురించి మాత్రమే తాను పాండ్యా ప్రస్తావన తెచ్చినట్టు చెప్పారు. 'నన్ను మరో పాండ్యాను చేయాలని మోదీ–షా ద్వయం ప్రయత్నించరని భావిస్తున్నాను. అదే జరగనున్నట్టయితే నేను నా మిత్రులను హెచ్చరించాల్సి ఉంటుంది' అని స్వామి పేర్కొన్నారు.

## తిరుమలలో వైభవంగా పుష్పయాగం

(మొదటి పేజీ తరువాయి

నక్షత్రమైన శ్రావణమాసంలో వార్షిక బ్రహ్మోత్సవం అనంతరం పుష్పయాగం నిర్వహిస్తామన్నారు. మానవాళిని, పశు,పక్ష్యాదులను భూకంపాలు, తుఫానులు, అంటువ్యాధుల నుంచి రక్షించాలని కోరుతూ వార్షిక పుష్పయాగాన్ని నిర్వహించినట్లు తెలిపారు. చామంతి, మొగలి, కనకాంబరం, వివిధ రకాల గులాబీలు, తామరలు, లిల్లీలు, మనుసంపంగి, మనోరంజితంతో పాటు తొమ్మిది టన్నులకు పైగా పూలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఈవోతో పాటు ఆలయ డీఈవో రమేష్‌బాబు, ఉద్యానవన డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, వీజీఓలు బాలిరెడ్డి, గిరిధర్, ఏవీఎస్‌వోలు గిరిధర్, శివయ్య, పారుపట్టేదార్ తులసీప్రసాద్ పాల్గొన్నారు.



## 'వంతెన' బాధితులకు ప్రధాని పరామర్శ

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను ఆదేశించారు. దుర్ఘటన నుంచి నేర్చుకున్న పాఠాలను వీలైనంత త్వరగా అమలు చేయాలని సూచించారు. అయితే.. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో ఆస్పత్రి వర్గాలు అర్ధరాత్రి హడావుడిగా మరమ్మతులు చేయడం, పేషెంట్లకు తాగునీటి సౌకర్యాన్ని కొత్తగా కల్పించడం, వార్డులకు రంగులు వేయడం, ఎంపిక చేసిన పేషెంట్లను ఆయా వార్డుల్లో కొత్త పడకలపైకి తరలించడం తీవ్ర విమర్శలకు తావిచ్చింది. ప్రధాని పరామర్శకు మొదటి అంతస్తులోని కొంతమంది పేషెంట్లను ఎంపిక చేసిన ఆస్పత్రి వర్గాలు.. ఎలా మాట్లాడాలో వారికి ముందే శిక్షణ ఇచ్చాయి. అనంతరం.. ఆస్పత్రిలోని కింది అంతస్తులో ఇన్నాళ్లుగా ఖాళీగా ఉన్న వార్డును డీప్ క్లీనింగ్ చేసి, కొత్త మంచాలు, వాటిపై కొత్త దుప్పట్లు వేసి అక్కడికి వారిని తరలించాయి. కొన్ని దుప్పట్లపై జామ్‌నగర్ ఆస్పత్రి లోగోలు ఉండడం గమనార్హం. ఆస్పత్రి అందంగా కనపడేందుకు..

40 మంది పెయింటర్లను రప్పించి రాత్రంతా రంగులు వేయించారు. మోదీ వెళ్లే వార్డుల్లో కూడా రంగులు వేశారు. పేషెంట్లకు తాగునీటి సౌకర్యం కల్పించాల్సిన బాధ్యతను ఇన్నాళ్లూ మరచిన ఆస్పత్రివర్గాలు.. ప్రధాని వస్తుండడంతో అప్పటికప్పుడు నాలుగు కొత్త వాటర్ కూలర్లను తెప్పించాయి. విషాదమేంటంటే.. వాటికి ఇప్పటికీ నీటి సరఫరా కల్పించలేదు. ప్రధాని మచ్చు నది వద్దకు చేరుకున్నప్పుడు అక్కడ బ్రిడ్జి మరమ్మతులు చేపట్టిన ఒరేవా కంపెనీ పేరు కనపడకుండా ప్లాస్టిక్ షీట్లతో కప్పివేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగా.. ప్రమాదం జరిగిన రెండు రోజులకు ప్రధాని మోదీ అక్కడకు వెళ్లడం, ఆస్పత్రి వర్గాల నాటకీయ ధోరణిపై కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాయి. బ్రిటిష్ కాలం నాటి వంతెనను.. దాని మరమ్మతులు పూర్తయ్యాయన్న సర్టిఫికెట్ లేకుండా తెరవడానికి ఎలా అనుమతిస్తారని నిలదీశాయి. మరోవైపు.. అమెరికా అధ్యక్షుడు బైడెన్, ఉపాధ్యక్షురాలు కమలాహ్యారిస్ ప్రమాదంపై విచారం వ్యక్తం చేశారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రమాదం పట్ల విచారం వ్యక్తం చేస్తూ సంతాప సందేశాన్ని ప్రధాని మోదీకి పంపించారు.

### సర్వేలు చేసేలా ఆదేశించండి..

మోర్బీలో వంతెన కూలి ఇంతమంది ప్రాణాలు కోల్పోవడంపై న్యాయవిచారణ జరిపించాలంటూ సుప్రీంకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. ఇలాంటి పాత, ప్రమాదకరమైన వంతెనల పరిస్థితిపై సర్వేలు నిర్వహించాలని అన్ని రాష్ట్రాలకూ ఆదేశించాలని పిటిషన్‌దారులు అందులో కోరారు. ఈ వ్యాజ్యం నవంబరు 14వ తేదీన విచారణకు రానుంది. ఈ కేసులో తొమ్మిది మందిని అరెస్టు చేసినప్పటికీ.. వారంతా చిరుద్యోగులేనని, కంపెనీ యాజమాన్యానికి సంబంధించిన వారెవరినీ అదుపులోకి తీసుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

## గిరిజనులకు రుణపడ్డాం
## గుజరాత్, రాజస్థాన్ పర్యటనల్లో ప్రధాని

జంబూగోడా/మాన్‌గఢ్, నవంబరు 1: గిరిజనులు, వారి త్యాగాలకు దేశం రుణపడి ఉంటుందని ప్రధాని మోదీ అన్నారు. స్వాతంత్ర్య జ్వాలను రగిల్చింది వారేనని ఇందుకు ఉదాహరణ బ్రిటిషర్లపై పోరాడిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని పేర్కొన్నారు. గుజరాత్‌లో పంచ్‌మహల్ జిల్లా జంబూగోడా, రాజస్థాన్‌లోని బన్‌స్వారా జిల్లా మాన్‌గఢ్‌లో గిరిజనులకు ప్రత్యేకించిన కార్యక్రమాల్లో మంగళవారం ఆయన పాల్గొన్నారు. గోవింద్ గురు, ఇతర గిరిజన యోధులకు నివాళులు అర్పించారు. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా.. స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నప్పటికీ ప్రాచుర్యానికి నోచుకోని యోధులను గుర్తించి వారి సాహస కృత్యాలను దేశమంతటా చాటిచెబుతున్న సంగతి తెలిసిందే. అల్లూరికి ముందు రాజస్థాన్‌లో ఆదివాసీ సమాజ్ మహారాణా ప్రతాపకు అండగా నిలిచిందని ప్రధాని గుర్తుచేశారు. భారత స్వాతంత్ర్య పోరాట గాథలోని ప్రతి పేజీ వారి సాహస కృత్యాలతో నిండిఉందన్నారు. వాజపేయి అధికారంలోకి వచ్చాకే గిరిజనుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారని చెప్పారు. ఆ తర్వాతే గిరిజన అభివృద్ధి పనులకు నిధులు ఖర్చుచేయడం మొదలైందన్నారు. గిరిజన నాయకుడు బిర్సా ముండా గౌరవార్థం నవంబరు 15ను 'జనజాతీయ గౌరవ్ దివ్‌స'గా ప్రకటించామని చెప్పారు.

### ఒకే వేదికపై మోదీ, గహ్లోత్, చౌహాన్

మాన్‌గఢ్‌లో జరిగిన 'మాన్‌గఢ్ ధామ్ కీ గౌరవ్ గాథ' కార్యక్రమంలో రాజస్థాన్, మధ్యప్రదేశ్ సీఎంలు అశోక్ గహ్లోత్, శివరాజ్‌సింగ్ చౌహాన్‌లతో కలిసి మోదీ వేదిక పంచుకున్నారు. రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్ ప్రజలకు ఈ ఊరితో వారసత్వ బంధం ఉందని ప్రధాని అన్నారు. గహ్లోత్, తాను సీఎంలుగా గతంలోనూ కలిసి పనిచేశామని చెప్పారు. మోదీ ఏ దేశం వెళ్లినా అంతులేని గౌరవాభిమానాలు లభిస్తున్నాయని.. గాంధీ పుట్టిన దేశానికి ప్రాతినిధ్యం వహిస్తుండడమే దీనికి కారణమని గహ్లోత్ వ్యాఖ్యానించారు

# టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే బీసీల అభివృద్ధి

**మునుగోడు లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్లను గెలిపించాలి**

**టిఆర్ఎస్ కు తెలంగాణ రాష్ట్ర బీసీ అసోసియేషన్ మద్దతు**

**కేటీఆర్ ను కలిసి మద్దతు ప్రకటించిన ఏ రాజేశ్వర్ యాదవ్**





(వార్త మిర్రర్ ప్రతినిధి ) : బి.సిల అభివృధి టీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని తెలంగాణ స్టేట్ బీసీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏ . రాజేశ్వర్ యాదవ్ అన్నారు. మునుగోడు లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. పుట్టపాకలో రాష్ట్ర ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ను కలిసి రాజేశ్వర్ యాదవ్, టిఆర్ఎస్ కు మద్దతును ప్రకటిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్, రాజేశ్వర్ యాదవ్ ను అభినందించారు. రాజేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ...మార్కెటింగ్ కమిటీల చైర్మన్ల నియామకాలలోను బి సి లకు 50 శాతం రేజర్వేషన్లను కల్పించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వాని దేని అన్నారు. విదేశాలలో చదివే విద్యార్థులకు 20 లక్షల రూపాయల మహాత్మా జ్యోతి రావు పూలే ఇంటర్నిప్ స్కాలర్షిప్ అందజేస్తున్న ఘనత తెరాస ప్రభుత్వానిదేనని అన్నారు . ఆరు సంవత్సరాలలో 261 బీసీ హాస్టళ్ళను సీఎం కేసీఆర్ ఏర్పాటు చేశారన్న అయన, అత్యంత వెనకబడిన బి సి లను గుర్తించి ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేశరన్నారు. బీసీ కుల సంఘాలకు సామజిక భవనాల నిర్మాణానికి దాదాపు 45 ఎకరాల స్థలము కేటాయించి వాటి నిర్మాణానికి సరిపడ కోట్లాది రూపాయలు కేటాయించారన్నారు. హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనాలు పెడుతున్నారని రాజేశ్వర్ యాదవ్ తెలిపారు. చేనేత కార్మికులకు చేతి నిండా పని కలిపించిన ఘనత తెరాస ప్రభుత్వానిదే నని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీసీ లకు ఇతర పార్టీల కన్నా ఎక్కువ ఎమ్మెల్యే సీట్లు కేటాయించారన్నారు. బీసీల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి, బీసీలంతా అండగా నిలవాల్సిన అవసరం ఉందని రాజేశ్వర్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కృష్ణారావు యాదవ్, నాయకులు రంగనాథ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీది ఢిల్లీ అహంకారం

యాదాద్రి భువనగిరి, నవంబర్ 1: బీజేపీది కాంట్రాక్టులు ఇస్తామనే ఢిల్లీ అహంకారం అయితే మనది తెలంగాణ ఆత్మగౌరవమని ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ వడ్లు కొనుడు చేతకాదు కానీ వందల కోట్లు పెట్టి ఎమ్మెల్యేలను మాత్రం కొనే కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. సీఎం కేసీఆర్ దెబ్బకు బీజేపీ దిమ్మ తిరిగిందని, కమలం నేతలు ముఖం చాటేసుకొన్నారని దుయ్యబట్టారు. కేంద్రం వడ్లు కొనకున్నా కేసీఆర్ ప్రతి గింజ కొన్నారని గుర్తుచేశారు. ఢిల్లీలోని బీజేపీ నేతలు మాత్రం నూకలు బుకమని హేళన చేశారని మండిపడ్డారు. నూకలు బుకమని తెలంగాణ రైతులను అవమానించిన బీజేపీ తోకలు కత్తిరించాలని పిలుపునిచ్చారు. మునుగోడు టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ మంగళవారం నల్లగొండ జిల్లా మర్రిగూడ, నాంపల్లి, చండూరులో మంత్రి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రసంగిస్తూ.. బీజేపీ నేతలు డబుల్ ఇంజిన్ సరార్ అంటున్నారని.. కానీ, వాళ్లది ట్రబుల్ ఇంజిన్ సరార్ అని ఎద్దేవా చేశారు. బీజేపీ బట్టేబాజ్ మాటలు వింటే గోస పడతారని ప్రజలకు సూచించారు. ఎమ్మెల్యేల కొనుగోలు కుట్రపై సీఎం కేసీఆర్ కొట్టిన దెబ్బకు బీజేపీ దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అయిపోయిందని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ దెబ్బకు బీజేపీ నేతలు ముఖం చాటేశారని ఎద్దేవాచేశారు. ఢిల్లీ బీజేపీ దూతలు చంచల్‌గూడ జైల్లో ఉన్నారని, ఢిల్లీ బీజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు ఇక ఇటువైపు రావడానికి గజగజ లాడుతున్నారని ఎద్దేవాచేశారు. ఢిల్లీ అహంకారం గెలవాలా? తెలంగాణ ఆత్మగౌరవం గెలవాలా ఆలోచించండి? అని పిలుపునిచ్చారు. చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ సాధిస్తే.. ఢిల్లీలోని బీజేపీ ఇప్పుడు తెలంగాణను ఆగంచేసేందుకు సిద్ధమైందని చెప్పారు. తెలంగాణ రాకపోతే రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్తు, కల్యాణలక్ష్మి వచ్చేవా? కేసీఆర్ సీఎం కాకపోతే అవ్వలకు రూ.2వేల పింఛన్ వచ్చేదా? అని మంత్రి హరీశ్‌రావు అన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెడితే రూ.6వేల కోట్లు ఇస్తమని పేర్కొంటూ కేంద్ర ఆర్థిక శాఖ ఢిల్లీ నుంచి లేఖ పంపిందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. నాడు తొండి సంజయ్ చెప్పిన ముచ్చట ఉట్టిదేనని, టీఆర్ఎస్ ఆందోళనే నేడు నిజమయ్యిందని అన్నారు.'బోరు బాయి కాడ మీటర్ పెట్టుండ్రి.. బిల్లు రైతు ఇంటికి పంపుండ్రి' అని లేఖలో చెప్పిండ్రని గుర్తుచేశారు. మీటర్ పెట్టమంటరా.. వద్దా..? అని ప్రశ్నించారు. మీటర్లు వద్దంటే.. మూడో తేదీన కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు సామాన్యులపై ధరల భారం మోపుతున్నదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. తెలంగాణ సర్కారు ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ రూ.2వేల పింఛన్, ఆడబిడ్డల పెండ్లిళ్లకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద రూ.1,00,116, 24 గంటల ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్ ఇస్తుంటే.. బీజేపీ ప్రభుత్వం ఎల్‌ఐసీ, బ్యాంకులు, రైల్వే, ఎయిర్‌పోర్ట్‌లను కార్పొరేట్‌కు ధారదత్తం చేసిందని ఆరోపించారు. గ్యాస్ ధరలు పెంచి వంటింట్లో మంట పెట్టిందని మండిపడ్డారు. రూ.400 ఉన్న గ్యాస్‌బండ ధరను రూ.1,200 చేసిందని దుయ్యబట్టారు. రూ.18 వేల కాంట్రాక్ట్ ఇచ్చి రాజగోపాల్‌రెడ్డిని కొన్నదని ఎద్దేవాచేశారు. ' నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉంటదో.. బీజేపీ మాటల్లో నీతి, నిజం అంతే ఉంటది' అని ఎద్దేవాచేశారు. ఢిల్లీ బీజేపీ చేనేతపై 5 శాతం జీఎస్టీ వేసిందనీ, ఆధారాలతో చూపెట్టడంతో బీజేపీ నేతలు నల్లముఖం వేశారని మంత్రి పేర్కొన్నారు. మునుగోడులో ఓడిపోతామని బీజేపీ వాళ్లు డిసైడ్ అయ్యారని, అందుకే ప్రజలపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌గా చెప్పుకొంటున్న బీజేపీ పాలిత రాష్ట్రం కర్ణాటకలో బస్వరాజ్ అమర్ గోయల్ అనే కాంట్రాక్టర్ తాను చేసిన పనులకు బిల్లులు ఇవ్వాలంటే 40 శాతం కమీషన్ ఇయ్యమంటున్నారని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధాని మోదీకే ఉత్తరాలు రాశాడు. బీజేపీని గెలిపిస్తే మనదగ్గర కూడా ఆగం జేస్తదని హెచ్చరించారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.





## నేటి చందాపూర్ లో బిజెపి భారీ బైక్ ర్యాలీ

### బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీ ఎగ్గని నర్సిములు

మర్రిగూడ వార్త మిర్రర్ : మరి కూడా మండలం మేటి చందాపూర్ బిజెపి నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి బైక్ ర్యాలీ నిర్వహించి బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామం ప్రజలు మహిళలకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ గ్రామ సర్పంచ్ యాదయ్య మరియు గ్రామం నాయకులు మరియు పాలమూరు జిల్లా నాయకులు సదానందు సాయిరాం సూర్యనారాయణ రాజేందర్ రెడ్డి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందాం మునుగోడుని అభివృద్ధి చేసుకుందాం: టిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి మునుగోడుని అభివృద్ధి పథంలో నడిపించుకోవాల్సిన బాధ్యత మునుగోడు ప్రజలకు పైన ఉందని మతతత్వ పార్టీలకు మునుగోడు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు ర్యాకలశ్రీనివాస్ అన్నారు



## యువకుల్లారా సేవ చేసే నాయకుడికి గుర్తించి మీ ఓటు హక్కును వినియోగించుకోండి

## విద్యావేత్త రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రధాన పార్టీలు డబ్బు మద్యం విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నాయి యువత డబ్బుకు గాని మద్యానికి గాని ఆశపడకుండా నిజాయితీగా సేవ చేసే నాయకుడిని గుర్తించి మీ ఓటు హక్కును వినియోగించుకోండి



## లక్ష రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును అందజేస్తున్న సంఘం సంఘం నాయకులు

### రాష్ట్ర సగర సంఘం ఉపాధ్యక్షులు కనుకుల మొండయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : రాఘవాపూర్ లొ సగరసంగం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర రాఘవాపూర్ గ్రామానికి చెందిన కనుకుల సుజిత్ ఆక్సిడెంట్ లో మరణించినందున సగరసంగం సబ్యత్వం తీసుకున్నందుకు ఇన్సూరెన్స్ ఒక లక్ష రూపాయలు చెక్ రూపంగా పంపించారు దీనిని పంపిణీ చేసినవారు సగారసంగం రాష్ట్ర ఉప అధ్యక్షులు కనుకుల మొండయ్య జిల్లా అధ్యక్షులు మరుకు లక్ష్మన్ చేలుకలపెల్లి స్వామి జనగామ సదయ్య తడిచేట్టి సథయ్య బిక్షపతి అందచేశారు




## కార్మికులు ఐక్యంగా ఉండి పోరాడాలి

మిర్యాలగూడ వార్త మిర్రర్ : కార్మికులు ఐక్యంగా ఉండి పోరాడాలని మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగా రెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి కార్మికులను అన్యాయం చేయాలని చూస్తుందని ఆరోపించారు. కార్మికులకు కనీసం ఉపాధి లేకుండా ఉండాలని కుట్ర చేస్తుందని విమర్శించారు. చట్టాలను రద్దు చేసేంతవరకు బలమైన పోరాటాలు చేయాలన్నారు. సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నారు. హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులకు సిఐటియూ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా నాయకులు బిఎం నాయుడు, అధ్యక్షులు మంద రాజు, నాయకులు నాగుల్ మీరా, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట ముద్దుబిడ్డ విమల ని కలిసిన తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్

వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 1 : హైద్రాబాద్ లో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకురాలు బహుజన ముద్దుబిడ్డ అలుపెరుగని పోరాట గాయని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల ను సమాజానికి అందజేస్తున్న మన విమలక్క ని మర్యాద పూర్వకంగా కలసిన తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్



## జిల్లా కలెక్టర్ హరీశ్ స్వయంగా ఆదేశాలు ఇవ్వడం శుభపరిణామం సీపీఐ మండల కార్యదర్శి ఉమా మహేష్

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ గాజులరామరం డివిజన్లో జరుగుతున్న అక్రమ కట్టడాల పై గత నెల రోజులుగా సీపీఐ చేస్తున్న పోరాటం వల్ల,అదే విధంగా ఎప్పటికప్పుడు పత్రికలలో కథనాల ద్వారా ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్వయంగా రంగంలోకి దిగి ఇక్కడ జరుగుతున్న కబ్జాలను చూసి వెంటనే కబ్జా లను అపి, ప్రభుత్వ భూమిని కాపాడాలని చెపడాని సీపీఐ గా స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ మాటలు చేతల్లో చూపించాల్సిన బాధ్యత స్థానిక అధికారుల పై ఉందని ఒకవేళ అమలు చేయకపోతే మరోసారి పోరాటం చేస్తామని తెలిపారు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిందేనని, ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అవసరాల కోసం వాడుకొని పేద ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని అన్నారు,సీపీఐ మంచి పనులు చేస్తే ఎల్లప్పుడూ స్వాగతిస్తుందని అవకతవకలు జరిగితే పోరాడుతుందని హెచ్చరించారు, ప్రభుత్వం తీసుకోబోయే చర్యలపైనే మా భవిష్యత్తు పోరాటం ఆధారపడి ఉంటుందని అన్నారు.




# బాధిత కుటుంబాలకు భరోసా కల్పించిన నాగుర్ల



పరకాల : వార్త మిర్రర్ : నడికూడ మండల కేంద్రానికి చెందిన ఎడ్ల బండి ప్రమాదంలో బాలుడు సాయి మృతి చెందగా తండ్రి గాయలతో బయటపడిన విషయాన్ని తెలుసుకొని ఉజ్జల మల్లేష్ ను వారి ఇంటికి వెళ్లి తమ కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ ఓదార్చి ,పరామర్శించారు. అంతేకాకుండా వారిలో మనోధైర్యాన్ని కల్పించి,ఆర్థిక సహాయాన్ని అందజేసారు.ఈ సందర్భంగా చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. తనను నమ్మిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని,బాధలో ఉన్న వారికి అండగా ఉండాలని అన్నారు.ఏ సమయంలోనైనా ఏ ఆపద వచ్చినా తమకు అన్ని రకాలుగా ఆదుకుంటామని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు.కార్యక్రమం లో తెలంగాణ బీసీ సంఘం రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు వరికేల కిషన్ రావు,ఆర్.ఎంపి పిఎం.పి జిల్లా అధ్యక్షుడు నాగుర్ల సంతోష్ రావు,మండల నాయకులు లోకాటి నగేష్,గ్రామ అధ్యక్షుడు ఎండిగే వెంకటేశ్వర్లు ,రైతు నాయకులు వాంకే రాజు, మొర్రి నాగరాజు, మొర్రి చేరాలు, తాళ్ల రంజిత్, అట్టెం బాబు, ఎండిగే రణధీర్, కౌడగాని శ్రీనివాస్, ప్రశాంత్, కుమార్, నారాగాని రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవారత్న నేషనల్ అవార్డుకు ఎంపికైన గుంటోజు వెంకట నారాయణ

రేగొండ : వార్త మిర్రర్ : సేవా రత్న నేషనల్ అవార్డు 2022 సంవత్సరంనకు గాను లయన్స్ క్లబ్ ఆఫ్ తెలంగాణ కంటి వెలుగు వైస్ ప్రెసిడెంట్ మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన గుంటోజు వెంకటనారాయణ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించారు. అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లరాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎంతో మంది పేదప్రజలకు ఉచిత కంటి ఆపరేషన్స్ చేయించినందుకు గాను ఈ అవకాశం దక్కిందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమాలకు సంఘ సేవకులకు రచయితలకు కవులకు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డులు అందజేయనున్నట్లు తెలియజేశారు.ఈ సంవత్సరం నవంబర్ 13వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఆలిండియా బహుజన రైటర్స్ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా సేవరత్న నేషనల్ అవార్డులను




అందజేయనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఎస్ఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం యం గౌతమ్, రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, అవార్డుఎన్నిక కమిటీ సభ్యులు తాటికంటి ఐలయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఎమ్ఎస్ఎస్ఓ చైర్మన్ మైనంపల్లి రోహిత్ బాబు జన్మదిన వేడుకలు



వార్త మిర్రర్, మల్కాజ్గిరి : మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ మైనం పల్లి రోహిత్ బాబు జన్మదిన వేడుకలు మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని బి జే ఆర్ నగర్ లోని అంగన్వాడి స్కూల్ లో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అద్వర్యం లో కేక్ కటింగ్ చేసి పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. మల్కాజ్గిరి చౌరస్థలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ అద్వర్యం లో కేక్ కట్టింగ్ చేసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ చౌరస్తా లో కార్పొరేటర్ సునీత రామూయాదవ్,ఆధ్వర్యం లో కేక్ కటింగ్ చేసి వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణి చేయడం జరిగింది అనంతరం వికలాంగులకు 5 గురికి ఒక్కక్కరికి 5,000 చొప్పున 25,000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, వినయ్ గౌడ్,ఉపేందర్,సుధాకర్,గోపాల్ సింగ్, గంగాధరి కృష్ణ,శ్రీనివాస్,బాలకృష్ణ గుప్త, వసంత,జయశ్రీ,వైశాలి,రాహుల్, డివిజన్ అధ్యక్షుడు సత్యమూర్తి,బాబు,సత్యనారాయణ,సంపత్ రావు,ఉమాపతి, సంతోష్,బిక్షపతి, బ్రమ్మయ్య,కవిత, వైశాలి, రాము,కిషోర్ పాల్గొన్నారు.



## మీ సర్పంచ్ శ్రీహరి డైనమిక్ లీడర్ అభివృద్ధి విషయంలో రాజీ పడడు

### టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర మంత్రి కేటీఆర్

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర మంత్రి కేటీఆర్ ప్రచారంలో సంస్థాన్ నారాయణపూర్ గురించి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీ గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి ఈ అభివృద్ధి కార్యక్రమాలు మీ గ్రామ సర్పంచ్ డైనమిక్ లీడర్ శ్రీహరి ఎన్నుకున్నారు ఉన్నారు కాబట్టి బాగుపడాలంటే ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవాలి ప్రభుత్వం పంపించే నిధులతో అభివృద్ధి జరుగుతుందని కేటీ రామారావు తెలియజేశారు ఈ ప్రకటన చేయగానే ఒక్కసారిగా సభలో చప్పట్లతో భాజా భజంత్రీలతో జనాలు ఆనందపడ్డారు




## ప్రజలు ఇచ్చిన ఆదరణ బట్టి బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి భారీ మెజారిటీ తో విజయం ఖాయం

### బీజేపీ జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి

దుండిగల్ మున్సిపాలిటీ, వార్త మిర్రర్ మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మర్రిగూడ మండలం అజిలాపూర్, నర్సింపూర్ లలో వారం రోజులుగా ప్రచారంలో పాల్గొన్న బీజేపీ కోశాధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన ఆదరణ బట్టి బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి భారీ మెజారిటీ తో విజయం ఖాయం అని అన్నారు, ఈ కార్యక్రమంలో యువమోర్చ జిల్లా కన్వినర్ డి సీతారాంరెడ్డి తో పాటు మున్సిపల్ జి ఎస్ ఏ శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు కే మురళి దర్, హన్మంత్ యాదవ్, సాయి యాదవ్, అజిలాపూర్ గ్రామ కార్యకర్తలు వెంకట్ రెడ్డి,సత్తయ్య గౌడ్, సత్తిరెడ్డి,సైదులు, అంజయ్యగౌడ్ తదితరులు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## జెండా ఊపి జోడో యాత్రకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్

తల్లకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 1 : రంగ్గరెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల కేంద్రం నుండి భారత్ జోడో యాత్రకి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి అంజయ్య గుప్తా మాజీ ఎంపీటీసీ రాములు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్ మండల నాయకులు విష్ణు గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిగ్రీ కృష్ణ మాధవరెడ్డి రాఘవేందర్ రెడ్డి యాదయ్య రమేష్ మాజీ ఉపసర్పంచ్ చెన్నకేశవులు యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శులు రవీందర్ తిరుపతి యువజన కాంగ్రెస్ నాయకులు అజీమ్ శంకర్ ఆరిఫ్ నరేష్ ముదిరాజ్ నరేందర్ గౌడ్ శివకుమార్ గౌడ్ వెంకటేష్ రాహుల్ వరుణ్ సాయినాథ్ శివ తదితరులు పాల్గొన్నారు




# మునుగోడు మహిళా సోదరీమణులు అంతా పాల్వాయి స్రవంతి వైపే

## కేతావత్ భీల్యా నాయక్, ప్రకాష్ రెడ్డి



మర్రిగూడ నవంబర్ 01 వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారం మంగళవారం నాడు చివరి రో కావడంతొ టీపీసీసీ నాయకులు కేతావత్ భీల్యా నాయక్, భూపాలపల్లి జీల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి ముఖ్యమంత్రి ఇంచార్జీ గ్రామమైన లెంకలపల్లిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపును ఆకాంక్షిస్తూ మాజి మంత్రి ప్రస్తుత శాసన సభ్యులు శ్రీధర్ బాబు, శాసన మండలి సభ్యులు జీవన్ రెడ్డి తో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అవినీతి పరులకు, భూ బకాసురులకు మునుగోడు ప్రజల ఆత్మాభిమానానికి జరుగుతున్న ఎన్నికలు అని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ మహీళ లకు టికేట్ ఇవ్వడంతో సొదరిమనులందరు ఎకమై పాల్వాయి స్రవంతిని అత్యదీక మెజార్టీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజి శాసన సభ్యులు బాలు నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహ రేడ్డి,మెతిరాం,వెంకట్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చని కెసిఆర్ కు బుద్ధి చెప్పాలి: కోదండరాం



మిర్యాలగూడ వార్త మిర్రర్ : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలను, అమరుల త్యాగాలను, ఉద్యమ ఆకాంక్షలను మరిచి అక్రమ సంపాదన, ఆధిపత్య రాజకీయాల కొరకే తహతహలాడుతున్నాడనీ , మునుగోడు ఎన్నికల్లో కేసీఆర్ కు బుద్ధి చెప్పాలని తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరాం పిలుపునిచ్చారు. మునుగోడు ఉప ఎన్నికల్లో తెలంగాణ జన సమితి అభ్యర్థి పల్లె వినయ్ కుమార్ గౌడ్ గెలుపుని కాంక్షిస్తూ మంగళవారం తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో చౌటుప్పల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కోదండరా మాట్లాడుతూ బిజెపి ఒక వ్యక్తి స్వార్థం కోసం ఎన్నికలను తీసుకొచ్చిందని టిఆర్ఎస్ పార్టీ నేమో తన ఆధిపత్యం నిరూపించుకుంటూ కొరకు ఈ ఎన్నికలను వ్యాపారంగా అత్యంత అప్రజా స్వామికంగ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు అని విమర్శించారు. రెండు పార్టీలు ఓటర్లను వివిధ రూపాల్లో మభ్యపెడుతూ బేరాలుతున్నారని ఆయన విమర్శించారు. .స్థానికంగా ప్రజా సమస్యలను ఈ ఎన్నికల్లో ఎ జెండగా చర్చించకుండా కేవలం తమ ఆధిపత్యం కొరకు పరస్పర రాజకీయ విమర్శలతో పబ్బం గడుపు కుంటున్నారని ప్రజలను పక్కదో పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. మునుగోడు నియోజకవర్గంలో ఉన్నటువంటి స్థానిక పరిశ్రమంలో స్థానిక యువకులకు ఉద్యోగాలు కల్పించడంలో ఇరుపార్టీలు విఫలమైనాయని, వీరి వైఫల్యం మూలంగా చౌటుప్పల్ ప్రజలు కాలుష్య బారిన వడ్డారని ఆయన విమర్శించారు. కృష్ణా జిల్లాల్లో తెలంగాణ వాటాను నిర్ధారించడంలో ఈ రెండు పార్టీలు దొంగాటాడుతూ ఒకరినొకరు సహకరించుకుంటూ నల్లగొండ జిల్లా ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రాజెక్టుల పేరుతో ప్రజల వద్ద నుండి బలవంతంగా లాక్కున్న భూములకు నష్టపరిహారం చెల్లించకుండా చర్లగూడెం ప్రాంత ప్రజలను బెదిరిస్తునవారని అన్నారు. చేనేత కార్మికులపై ప్రేమను వలుకబోస్తున్న ఇరువురు నాయకులు చేనేతపై జిఎస్టి ఎత్తివేయడంలో ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి మంత్రం పట్టిస్తున్న కేసీఆర్ మరియు బిజెపి నాయకులు దమ్ముంటే మర్రిగూడెం చేరస్తాకు రావాలని చర్లగూడెం శివన్న గూడెం ప్రజల సాక్షిగా బహిరంగ చర్చకు రావాలని ఆయన సవాల్ చేశారు. జన సమితి మాత్రమే మునుగోడు ప్రాంత సమస్యలపై నిరంతరం పోరాడుతుందని ఈ ప్రాంత ప్రజలకు అండగా నిలబడిందని ఆయన అన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని వదులుకొని పోయినటువంటి కెసిఆర్ కు తెలంగాణ ప్రజలను ఓటు అడిగే అర్హత లేదని కోదండరాం విమర్శించారు . తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుట కొరకు తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు తెలంగాణ జన సమితి అభ్యర్థి పల్లె వినయ్ గౌడ్ ను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు .నియోజక అభ్యర్థి పల్లె వినయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి తన కాంట్రాక్టుల కోసమే మునుగోడు ఉప ఎన్నిక ప్రజల మీద రుద్దాడని విమర్శించారు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం తప్ప ఏనాడు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు నిరంతరం ప్రజా ఉద్యమాల్లో ఉండే తాను నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మరియు అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం అక్రమంగా రద్దు చేసిన దళితుల , గిరిజనులకు భూపట్టాలు ఇప్పిస్తానని తెలిపారు .ఈ యాత్ర లో జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు,,దర్మార్జున్, గోపగాని శంకర్రావు బైరి ,రమేష్ నిర్జన రమేష్ , సలీం పాషా, లక్ష్మి, బాబు మహాజన్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు పాన్నాల గోపాల్ రెడ్డి, మాంధ్ర మల్లయ్య , మారబోయిన శ్రీధర్ ,దేశపాక శ్రీను, స్రవంతి, పుష్ప నీల తుల్జా రెడ్డి, వె%శీ%కట్ రెడ్డి, ఆంజనేయులు శ్రీను నాయక్ కొత్త రవి తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

## మిట్టగడుపుల పురుషోత్తం సతీమణి స్వరూప ప్రార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన బిషప్ డా దుర్గం ప్రభాకర్, రెవ.ఇరుగు శాంసన్



వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యపేట జిల్లా నవంబర్ 1 : తుంగతుర్తి మండల కేంద్రంలోని తుంగతుర్తి నియోజకవర్గం పాస్టర్స్ అధ్యక్షులు పాస్టర్ మిట్టగడుపుల పురుషోత్తం సతీమణి స్వరూప సోమవారం గుండె పోటుతో అకాల మరణం చందగా మంగళవారం సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డా దుర్గం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఇరుగు శాంసన్ లుక్రైస్తవ నాయకులతో కలిసిప్రార్థివ దేహానికి పూల మాల వేసి వారి కుటుంబంను ఓదార్చి ప్రార్థించి పరామర్శించినారు. అనంతరం వారు పాస్టరమ్మ స్వరూప గూర్చి మాట్లాడుతూ నిత్యం క్రైస్తవులకు పాస్టర్స్ కు అందుబాటులో ఉండి ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరిని ప్రేమతో చేర్చుకొని గొప్ప పరిచర్య చేసేదని తను లేని లోటు కుటుంబానికి తీరని వేదన అన్నారు. ఈ కార్యక్రమంలో బోనగిరి స్టిఫెన్సు, తుంగతుర్తి నియోజకవర్గం పాస్టర్స్ గౌరవ అధ్యక్షులు వి. పి. దానియేలు తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సి. హెచ్. కిరణ్,ఉపాధ్యక్షులు బ్రదర్ సుదీర్,జిల్లా పెలోషిప్ ప్రధాన కార్యదర్శి కేలోత్ చంద్రశేఖర్, పాస్టర్ బాబు రావు,పాస్టర్ వాటం శామ్యూల్, పాస్టర్ పి. వి. బోయజ్ పాస్టర్ బోడ లూకా పాస్టర్ సైమన్ చార్లెస్,పాస్టర్ ఏసురత్నం,పాస్టర్ సల్మాన్ రాజు అశోక్,పాస్టర్ ప్రభుదాస్,పాస్టర్ ఆశీర్వాదం,పాస్టర్ గాజుల రమేష్ పాల్గొన్నారు.



## బైకు ర్యాలీ జండా ఊపి ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి,జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి


దుండిగల్ మున్సిపాలిటీ, వార్త మిర్రర్ మునుగోడు ప్రచారం లో మర్రిగూడ మండలం అజిలాపూర్, నర్సింపూర్ గ్రామాల బూత్ ఇంచార్జి బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం ముగింపు సందర్భంగా బైకు ర్యాలీ జండా ఊపి ప్రారంభించి వాడ వాడన ముమ్మర ప్రచారం చేశారు, ఈ కార్యక్రమం లో జి ఎస్ డి విగ్నేశ్వర్, జి ఎస్ ఏ శ్రీనివాస్ యాదవ్,ఉపాధ్యక్షులు కే మురళి దర్,హన్మంత్ యాదవ్,సాయి యాదవ్,తదితరులు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మన రాజగోపాల్ రెడ్డి ని గెలిపించుకుందాం మన ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం

రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 01 ..

చివరి రోజు ప్రచారంలో భాగంగా మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం ప్రచారంలో భాగంగా చౌటుప్పల్ మున్సి పాలిటీ 15 వ వార్డ్ లో 48 బూత్ తంగడపల్లి లో స్థానిక కౌన్సిలర్ శక్తి కేంద్రం ఇంఛార్జి మరియు భూత్ కమిటీల అధ్యక్షులు,కార్యకర్తలతో కలిసి గడపగడపకు ప్రచారంలో భాగంగా రాజగోపాల్ రెడ్డి భారి మెజారిటీ గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం నిర్వహించిన వంగా మధు సూదన్ రెడ్డి ఓటర్లను కలుస్తూ ఆత్మగౌరవానికి అహం కారానికి మధ్య జరుగుతున్నటువంటి ఈ ఉపఎన్నిక లో బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి అండగా నిలుస్తూ నవంబర్ మూడో తారీఖున జరిగేటువంటి ఉపఎన్నికలో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో రాజగోపాల్ రెడ్డి గెలిపించవలసిందిగా ఓటర్లను కోరారు



## నేటితో ముగిసిన ఎన్నికల ప్రచారం కర్మికొండ అశోక్

రంగారెడ్డి వార్త మిర్రర్ : నేటితో మునుగోడు నియోజకవర్గంలో ప్రచారం ముగిసిందని బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు కర్మికొండ అశోక్ పేర్కొన్నాడు మేము నిర్వహించిన 15 రోజుల ప్రచారంలో మహిళలు యువకులు అత్యంత ఉత్సాహంతో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలుపు కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రచారం నిర్వహించారని అశోక్ తెలిపారు బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి విజయం తధ్యమని ఎవరు ఎన్ని ప్రలోభాలు పెట్టిన ప్రజలు బిజెపి వైపే మొగ్గు చూపు తున్నారని అశోకు తెలిపారు మునుగోడు నియోజకవర్గ ప్రజలు కమలం గుర్తుకే ఓటేసి అధిక మెజారిటీతో గెలిపిస్తారని అశోక్ ధీమా వ్యక్తం చేశారు



## కొయ్యలగూడెం గ్రామంలో చివరి రోజు ప్రచారంలో దుండిగల్ మున్సిపల్ నాయకులు సుంకరి కృష్ణ, నర్సిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

దుండిగల్ మున్సిపల్, వార్త మిర్రర్ నవంబర్ 1 మునుగోడు నియోజకవర్గం, కొయ్యలగూడెం గ్రామంలో చివరి రోజు ముమ్మరంగా ప్రచారంలో దుండిగల్ మున్సిపల్ నాయకులు సుంకరి కృష్ణ నర్సిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి లు ఇంటింటికి తిరుగుతూ టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు.

## మునుగోడు అభివృద్ధికై ధర్మయుద్ధం చేస్తున్న రాజగోపాల్ రెడ్డిని గెలిపించండి

### బిజెపి నేత ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్తమిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా కుటుంబ పాలన వ్యతిరే కంగా మునుగోడు అభివృద్ధి ధ్యేయంగా ధర్మ యుద్ధం చేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని అత్యంత మెజార్టీతో గెలిపించాలని కరోనా కష్టకాలంలో మునుగోడు ప్రజలకు అండగా ఉండి సహాయ సహకారాలు అందించిన సుశీలమ్మ ఫౌండేషన్ సేవలను గుర్తించుకొని కమలం పువ్వుకు ఓటు వేయాలని మునుగోడు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు



## మునుగోడు లో మహిళ గర్జన విజయవంతం

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 1 : సభలో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు. టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు. టీపీసీసీ డెలిగెట్ మెబంర్ ఎల్లాల జలపతి రెడ్డి.. మునుగోడు ఉపఎన్నికల్లో భాగంగా మహిళ గర్జన సభలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు,మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి తో కలిసి సభలో పాల్గొన్నారు. అనంతరం జువ్వాడి నర్సింగ్ రావు,మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయం అని అన్నారు.ఈ సభలో కోరుట్ల నియోజకవర్గం నుండి టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు.టీపీసీసీ డెలిగెట్ మెబంర్ ఎల్లాల జలపతి రెడ్డి, పాల్గొన్నారు.



## ఇంటింటికి ప్రచారంలో మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్

రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 01 : మునుగోడు ఎన్నికల ప్రచారం ఎం ఎల్ సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మర్రిగూడ మండలం సరంపేట తండా లో ఇంటింటికి ప్రచారంలో భాగంగా జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్ నెక్కొండ జడ్పిటిసి సరోజ హరి కిషన్ నాయక్ రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు అలంకానిపేట సర్పంచ్ అనంతలక్ష్మి రవి గారితో కలిసి సరంపేట తండాలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించడం జరిగినది



## మునుగోడు అభివృధి టిఆర్ఎస్‌తోనే సాధ్యం

### ఎన్నారైలంతా టిఆర్ఎస్ వైపు

### ఎన్నారై టిఆర్ఎస్ నాయకులు పల్లె నిశాంత్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజలందరూ కూడ కార్ గుర్తుకే ఓటు వేసి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని బారి మెజారిటీ తో గెలిపించాలని ఎన్నారై టిఆర్ఎస్ నాయకులు పల్లె నిశాంత్ రెడ్డి అన్నారు. దేశం లో ఎక్కడ లేని విధంగా కెసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అన్ని ప్రతి ఇంటికి చేరుతున్నాయి అని అన్నారు . సంక్షేమ పథకాలతో మునుగోడు ప్రజలు అందరూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. మునుగోడు అభివృధి కోసం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. మధుసూధన్ రెడ్డి , కార్తిక్‌రెడ్డి , ప్రదీప్‌గౌడ్ , సాయిరామ్, వంశీ పాల్గొన్నారు



## కారు గుర్తుకే మన ఓటు.. చివరి రోజు ప్రచారంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద్

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ మునుగోడు ఉప ఎన్నిక ప్రచారం నేటితో చివరి రోజు కావడంతో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ప్రచారాన్ని ముమ్మరం చేశారు,ఈ మేరకు తంగడపల్లి గ్రామంలోని 5, 6వ వార్డులకు ఇంఛార్జిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు,ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేశారు,3వ తేదీన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

## అసత్య సర్వే రిపోర్ట్‌పై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కన్నెర్ర

హైదరాబాద్: మునుగోడు ఉపఎన్నికల నేపథ్యంలో అంతరిక సర్వేక్షణ సర్వే రిపోర్ట్ పేరిట ఒక అజ్ఞాత వ్యక్తి సంతకం చేసిన నకిలీ పత్రం ద్వారా ప్రజలను గందరగోళ పరచడానికి సోషల్ మీడియాలో అసత్య వార్తలను ప్రసారం చేస్తున్నారని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మండిపడింది. తాము అటువంటి సర్వే ఏదీ నిర్వహించలేదని స్పష్టం చేస్తూ, ఈ నకిలీ పత్రం ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించింది. దీనికి సంబంధించి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ పేరిట ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వ్యక్తి నిర్మాణము ద్వారా దేశ వైభవము సాధించాలనే మౌలికమైన లక్ష్యముతో 97 సంవత్సరాలుగా పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ అని, సంస్థాగతంగా రాజకీయాలతోగాని, రాజకీయ సర్వేలలోగాని పాలుపంచుకోదని స్పష్టం చేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు కీలకమైన అంశం కనుక ప్రజలందరూ నిర్భయంగా, తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించింది. సాంస్కృతిక, స్వచ్ఛంద సంస్థ అయిన తమపై ఇటీవల కొందరు తమ రాజకీయ ప్రయోజనాల కోసం అసంబద్ధమైన, అసత్యమైన వార్తలు, కథనాలు, వ్యాఖ్యానాల ద్వారా అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నం చేయడం సరికాదని ఆర్ఎస్ఎస్ హెచ్చరించింది. ఈ విధంగా వ్యవహరించడం బాధ్యతాయుతమైన ఏ సంస్థకుగాని, వ్యక్తికి గాని తగదని, ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యాన్ని, సామాజిక విలువలను అగౌరవపరచడమే అవుతుందని సంఘ్ అభిప్రాయపడింది. ఈ నకిలీ పత్రం ద్వారా జరుగుతున్న తప్పుడు వార్తలకు బాధ్యులైన వారిని గుర్తించి చట్ట బద్ధమైన చర్యలు తీసుకోవాలని కాచం రమేశ్ ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.



## విద్యార్థులకు పేదలకు ఆర్థిక సాయం లో ముందంజు

### బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 1 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి పేద విద్యార్థులకు పేద ప్రజలకు అండగా ఉండి వారికి తోచిన సాయం చేస్తున్నా గుత్తి బాలస్వామి స్వయంగా వెళ్లి వారికి తోడుగా ఉండి వారి కష్టసుఖాలను తెలుసుకొని కష్టాలలో తోడుగా ఉంటాననీ వాళ్ళకి భరరో ఇచ్చిన గుత్తి బాలస్వామి



## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత : ఏవో సందీప్ కుమార్ రెడ్డి

నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి వార్త మీర్రర్ 1/11 : తెలకపల్లి మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని మండల వ్యవసాయ అధికారి డి సందీప్ కుమార్ రెడ్డి అన్నారు మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం లో భాగంగా మండల పరిధిలోని దాసుపల్లి గ్రామంలోని పాలెం వ్యవసాయ విశ్వవిద్యాలయం రావేప్ విద్యార్థులతో కలిసి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఎదురుగా మొక్కలను నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాళీ ప్రదేశాల్లో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్వతమ్మ కార్యదర్శి నజీర్ వార్డు సభ్యులు రావేప్ విద్యార్థులు అర్చన, ఐశ్వర్య, అక్షిత, అంబికా, అనూష మరియు కావ్య శ్రీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## కొయ్యలగూడెం ఇంటింటి ప్రచారంలో బరంపేట్ కౌన్సిలర్ నర్సిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

దుండిగల్ మున్సిపాలిటీ, వార్త మిర్రర్ నవంబర్ 01: మునుగోడు నియోజకవర్గం, ఉప ఎన్నికల్లో భాగంగా కొయ్యలగూడెం గ్రామం ఇంచార్జి మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు ఆధ్వర్యంలో బరంపేట్ కౌన్సిలర్ నర్సిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఈరోజు ఇంటింటి ప్రచారంలో పాల్గొని గ్రామంలో కాలనీ వాసులు నిర్వహించిన సమావేశంలో పాల్గొని వారి యొక్క సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపిన కారు గుర్తుకు ఓటు వేసి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్‌ను గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం : మంత్రి సబితా ఇంద్రారెడ్డి

(వార్త మిర్రర్ ప్రతినిధి )

ఊర్లన్నీ చుట్టివచ్చి....గడప గడపకు పాదయాత్ర ద్వారా వెళ్లి ఒక్కో ఓటర్ ను అనేక మార్లు కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించి చెప్పి కార్ గుర్తుకు ఓటు వేయాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభ్యర్థించారు.ఈ నెల 3న జరుగనున్న పోలింగ్ సందర్భంగా ప్రచార పర్వానికి చివరి రోజు అయిన మంగళవారం నాడు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎన్నికల ఇంచార్జ్ గా ఉన్న గ్రామాల పరిధిలో భారీ ర్యాలీ నిర్వహించి ఓట్లు అభ్యర్తించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి విశేష స్పందన లభించింది. టి ఆర్ ఎస్ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరాయని,తప్పనిసరిగా కార్ గుర్తుకు ఓటు వేసి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపిస్తామని స్వచ్ఛందంగా తరలి వచ్చిన ఆయా గ్రామాల ప్రజలు పేర్కొన్నారన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా నాంపల్లి మండలం పసునూరు,చెల్లవాణి కుంట,జమ్మి కుంట,నామ్ నాయక్ తాండా,హన్మ నాయక్ తాండాలలో విస్తృత ప్రచారం నిర్వహించి ఈ నెల 3 వ తేదీన జరిగే ఎన్నికల్లో మొదటి ఈవిఎం లోని రెండవ నంబర్ లో ఉన్న కార్ గుర్తుపై ఓటు వేసి టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని గెలిపించి అసెంబ్లీకి పంపి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. కార్ గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ఆశీర్వదించి గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇద్దామని అన్నారు.



# బైజూస్‌లో భారీగా ఉద్యోగాల కోత.. విమర్శలతో దిగొచ్చిన ఫౌండర్.. ఏమన్నారంటే

ఎడ్యుటెక్ సంస్థ బైజూస్ దాదాపు 2,500 మంది ఉద్యోగులను సాగనంపింది. దీంతో బలవంతంగా ఉద్యోగులకు ఉద్వాసన పలికిందంటూ బైజూస్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. ఫలితంగా సంస్థ ఫౌండర్, సీఈవో రవీంద్రన్.. ఉద్వాసనకు గురైన ఉద్యోగులకు క్షమాపణ చెప్పారు. స్థిరత్వం, లాభాలపై దృష్టి సారించామన్నారు. పరిస్థితుల ప్రభావంతో తొలగింపు తప్పలేదన్నారు. గతంలో సంస్థ వేగంగా అభివృద్ధి సాధించడానికి భారీగా ఉద్యోగులను తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్థిక మాంద్యం ముంచుకొస్తున్న వేళ.. 2022లో తలెత్తిన పలు పరిస్థితులు వ్యాపార స్వరూపాన్ని, స్వభావాన్నే మార్చేశాయని, బైజూస్ అందుకు మినహాయింపు కాదన్నారు.సంస్థ పనితీరును, సిబ్బందిని హేతుబద్ధీకరించడానికి ఐదు శాతం మంది ఉద్యోగులను అంటే సుమారు 2,500 మంది సిబ్బందిని తొలగించక తప్పలేదన్నారు. తమ సంస్థను వదిలి వెళ్లిన వారికి క్షమాపణ చెబుతున్నట్లు రవీంద్రన్ చెప్పారు. సిబ్బంది విధుల డూప్లికేషన్‌ను నివారించడానికి ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. సంస్థ లాభాలు గడించి, స్థిరత్వం సాధించిన తర్వాత.. ఉద్వాసనకు గురైన సిబ్బందికి భాగస్వామ్యం కల్పించడమే తమ తొలి ప్రాధాన్యం అని వ్యాఖ్యానించారు. కొత్తగా ఏర్పాటు చేసే ఉద్యోగాల్లో ఉద్వాసనకు గురైన వారికి ఫస్ట్ ప్రియారిటీ ఇస్తామని హామీ ఇచ్చారు.రోల్ డూప్లికేషన్లను నివారించడంలో భాగంగా ఈ కఠినమైన నిర్ణయాన్ని తీసుకోవాల్సి వచ్చిందని రవీంద్రన్ తెలిపారు. ఉద్యోగాలను కాపాడేందుకు తన వంతు కృషి చేశానని చెప్పుకొచ్చారు. కంపెనీ లాభాల్లోకి వచ్చి స్థిరత్వం సాధించాక.. తొలగించిన ఉద్యోగులను



కంపెనీలో భాగస్వామ్యం చేసుకోవడమే తమ మొదటి ప్రాధాన్యమని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని తమ మానవ వనరుల విభాగానికి సైతం తెలియజేసినట్లు చెప్పారు. కొత్తగా సృష్టించే ఏ పోస్ట్‌కైనా తొలగించిన ఉద్యోగులకే తొలి ప్రాధాన్యమిస్తామని హామీ ఇచ్చారు.

# సీఎన్జీ ఆప్షన్‌లోకి మారుతి బాలెనో.. ఎక్స్‌ఎల్-6.. తొలి వారంలో సేల్స్ షురూ

దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి.. నవంబర్ నుంచి మార్కెట్‌లోకి బాలెనో, ఎక్స్ఎల్-6 సీఎన్జీ వర్షన్ కార్లు అందుబాటులోకి తేనున్నది. ఈ రెండు మోడల్ కార్లను %--%ఎస్-సీఎన్జీ%--% ఆప్షన్‌లో తీసుకొస్తున్నది. వీటి ధరలు రూ.8.28 లక్షల నుంచి రూ.12.24 లక్షల మధ్య ఉంటాయని మారుతి సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (మార్కెటింగ్ అండ్ సేల్స్) శశాంక్ శ్రీవాత్సవ చెప్పారు. గతేడాది 2.3 లక్షల సీఎన్జీ వర్షన్ కార్లను విక్రయించామని, ఈ ఏడాది నాలుగు లక్షలకు పెంచాలని భావిస్తున్నట్లు పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ చెప్పారు. మారుతిసుజుకి తొలిసారి 2010లో ఎకో, ఆల్టో, వ్యాగన్‌ఆర్ మోడల్ కార్లను సీఎన్జీ వేరియంట్లలో మార్కెట్‌లోకి ప్రవేశ పెట్టింది. నాటి నుంచి ఇప్పటి వరకు 11.40 లక్షల సీఎన్జీ కార్లు విక్రయించామని శశాంక్ శ్రీవాత్సవ చెప్పారు.ఇప్పటికే సీఎన్జీ ఆప్షన్‌తో బాలెనో, ఎక్స్ఎల్-6 కార్ల ఉత్పత్తి ప్రారంభించామని, నవంబర్ తొలివారంలో సేల్స్ ప్రారంభిస్తామని శశాంక్ శ్రీవాత్సవ వెల్లడించారు. బాలెనో ఎస్-సీఎన్జీ వర్షన్ రెండు వేరియంట్లలో లభిస్తుంది. డెల్టా మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ (ఎంటీ) వర్షన్ ధర రూ.8.28 లక్షలు, జెటా (ఎంటీ) వర్షన్ ధర రూ.9.21 లక్షలకు పొందొచ్చు. ఎక్స్ఎల్-6 సీఎన్జీ ఆప్షన్ కారు కేవలం జెటా (ఎంటీ) వేరియంట్‌లో రూ.12.24 లక్షలకు అందుబాటులోకి తెస్తున్నది.మారుతిసుజుకి పాపులర్ హ్యాచ్‌బ్యాక్ మోడల్ స్విఫ్ట్‌ను గత ఆగస్టులో సీఎన్జీ వర్షన్‌లో తీసుకొచ్చింది. సీఎన్జీ వర్షన్ స్విఫ్ట్ సేల్స్ ప్రస్తుతం 14-15 శాతం ఉందని, బాలెనో సీఎన్జీకి అదే స్థాయిలో సేల్స్ ఉంటాయని మారుతి సుజుకి భావిస్తున్నది. గతేడాది 1300-1400




సీఎన్జీ ఆప్షన్ కార్లు సగటున బుకింగ్ అయితే, ఈ ఏడాది తొలి త్రైమాసికంలోనే 1400-1500 మధ్య బుకింగ్స్ నమోదయ్యాయి. గతేడాదితో పోలిస్తే సీఎన్జీ కార్ల ధరలు పెరిగినా.. ఈ ఏడాది రోజుకు 1300-1400 బుకింగ్స్ నమోదవుతున్నాయని శ్రీవాత్సవ చెప్పారు.



# మళ్లీ టాప్ 3లోకి అదానీ

ఫోర్బ్స్ ధనవంతుల జాబితాలో గౌతమ్ అదానీ మళ్లీ మూడో స్థానంలోకి వచ్చారు. దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండు వారాలు లాభాల్లో కదలాడుతుండటం కలిసొచ్చింది. ఈ క్రమంలోనే జెఫ్ బెజోస్‌ను మరోమారు వెనక్కినెట్టి రియల్ టైం బిలియనీర్లలో టాప్ 3లోకి అదానీ దూసుకొచ్చారు. అమెజాన్ షేర్లు నష్టపోతుండటం బెజోస్ సంపదను తగ్గించేస్తున్నాయి. కాగా, సోమవారం అదానీ సంపద 314 మిలియన్ డాలర్లు ఎగిసి 131.9 బిలియన్ డాలర్లకు చేరింది. బెజోస్ సంపద 126.9 బిలియన్ డాలర్లుగా ఉన్నది. అదానీ కంటే ముందు స్థానాల్లో బెర్నార్డ్ ఆర్నాల్ట్ (156.5 బిలియన్ డాలర్లు), ఎలాన్ మస్క్ (223.8 బిలియన్ డాలర్లు) ఉన్నారు. కాగా, గ్రీన్ ఎనర్జీ, డాటా సెంటర్లు, విమానాశ్రయాలు, ఆరోగ్య సంరక్షణ తదితర రంగాల్లో 150 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులను అదానీ గ్రూప్ పెట్టనున్నది. కేవలం గడిచిన ఏడేండ్లలోనే అదానీ గ్రూప్ మార్కెట్ విలువ 16 రెట్లకుపైగా ఎగబాకడం గమనార్హం. 2015లో దాదాపు 16 బిలియన్ డాలర్లుగానే ఉన్నది. మరోవైపు ఈ ఏడాది సుమారు 260 బిలియన్ డాలర్లు. కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు కొలువుదీరిన దగ్గర్నుంచే ఈ పెరుగుదల అన్న వార్తలూ వస్తున్న సంగతి విదితమే.

# ఈపీఎస్-95 నిబంధనలు సడలింపు

ఎంప్లాయీస్ పెన్షన్ స్కీం 1995 (ఈపీఎస్-95) సబ్‌స్క్రైబర్ల కోసం విత్‌డ్రాయల్ నిబంధనలను సడలించాలని ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో) నిర్ణయించింది. 6 నెలల కంటే తక్కువ సర్వీసు మిగిలి ఉన్న ఈపీఎఫ్‌వో సభ్యులకు ఉపసంహరణ ప్రయోజనాలను ఈపీఎస్ ఖాతాకూ వర్తింపజేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఈపీఎఫ్‌వో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) సిఫార్సు చేసింది. ప్రస్తుతం ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) స్కీం సబ్‌స్క్రైబర్లకు మాత్రమే ఈ సౌకర్యం ఉన్నది. కేంద్ర కార్మిక శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ నేతృత్వంలో 232వ సీబీటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగానే ఈపీఎస్-95లో పలు సవరణలను ప్రతిపాదించారు. కాగా, 34 ఏండ్లకుపైగా ఈ పథకంలో ఉంటున్నవారికి దామాషా పెన్షనరీ ప్రయోజనాలను ఇవ్వాలని కూడా సీబీటీ కేంద్రానికి సిఫార్సు చేసింది. దీంతో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ ప్రయోజనాన్ని నిర్ణయించే సమయంలో అధిక పెన్షన్ రానున్నది.



# పతనంలో రూపాయి రికార్డు

అక్టోబర్ నెలలో చివరిరోజైన సోమవారం డాలరు మారకంలో రూపాయి 30 పైసలు నష్టపోయి 82.77వద్ద ముగిసింది. దీంతో అక్టోబర్ నెల మొత్తంలో 1.77 శాతం విలువను రూపాయి కోల్పోయినట్లయ్యింది. అలాగే వరుసగా 10 నెలల పాటు నష్టాల్ని చవిచూసి రికార్డు సృష్టించింది. ఇంతకుముందు 2021 డిసెంబర్‌లో మాత్రమే రూపాయి లాభంతో ముగిసింది. 1985 తర్వాత రూపాయి ఇన్ని నెలల పాటు తగ్గడం ఇదే ప్రథమం.



## హన్మన్ టెంపుల్ అభివృధి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్‌రెడ్డి

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలో అభివృద్ధి పనులు తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ ఆంజనేయ స్వామి టెంపుల్ కి కరెంటు స్తంభాలు అండ్ లైటింగ్ వైర్ గ్రామ సర్పంచ్ హైమావతి రామస్వామి దృష్టికి తీసుకొచ్చి నారు గ్రామంలో పురాతనమైన దేవాలయం ఇక్కడ కరెంటు లేనందువలన ప్రజలు జాతర జరిగేటప్పుడు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పడం ద్వారా గుడి చాలా పవిత్రమైన గుడి అని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి తెలియజేయడం జరిగింది వెంబడి స్పందించి స్తంభాలు పంపడం జరిగింది కావున గ్రామ సర్పంచ్ అన్నగారికి కృతజ్ఞలు తెలిపారు అదేవిధంగా గ్రామ ప్రజలు కోరిక మేరకు సహకరించినందుకు గ్రామ ప్రజలందరూ భక్తి భావంతో మెలగాలని కోరుకుంటున్నారు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు సందర్శించడం జరిగింది నూనె రాఘవేందర్ లింగం గౌడ్ నరేందర్ గౌడ్ మేక భరత్ రెడ్డి బోయ కిషన్ మిన్నాల వినయ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## అంబెడ్కర్ విగ్రహాన్ని ద్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాగ్మారే అభిషేక్ డిమాండ్

వార్త మిర్రర్, కరీంనగర్ : మతిస్థిమితం లేదన్నది ఒక నాటకం మే, సైకో గాళ్ల కు అంబెద్కరే కనిపిస్తారా? మిగిలిన నాయకులు కనిపించారా? జోగుళాంబ గద్వాల జిల్లా దరూరు మండలంలోని రేవుల పల్లి గ్రామంలో ఈ రోజు రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహాన్ని అదే గ్రామానికి చెందిన వ్యక్తి రాడ్డు తో పగల గొట్టండం జరిగింది. జిల్లా లో అత్యంత అవమానకర రీతిలో ఈ మధ్య డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ విగ్రహాలపై దాడులు చేస్తునే ఉన్నారు? డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం... చేతులు విరగొట్టడం ఈ రోజు ఏకంగా బాడీ మొండ్యాం వేరు చేశారాంటే..... ఇది అనుకోకుండా... ఉన్మాదం తో చేసిన పని కాదు. ఉద్యేశ పూర్వకంగా కుట్ర పూరితమైన ఆలోచన తో దాడులు చేస్తున్నారుతప్ప మరొకటి లేదు. కేవలం అంబెడ్కర్ కనిపిస్తున్నారా? ఇది అంబెడ్కర్ కి జరిగిన అవమానం కాదు...యావత్తు భారత సమాజానికి అవమానం. దేశంలో ఎక్కడ లేని విదంగా మన గద్వాల జిల్లాలో నే ఎక్కవ గా ఎలాంటి సంఘటన లు చోటు చేసుకోవడం ఇక్కడి ప్రజా ప్రతినిధుల ...అధికారుల చేతగాని తనానికి నిదర్శనం. ఇది జిల్లా లో ఉండబడే దళిత సామాజిక వర్గాల పై దాడి గా పరిగణించాలి. కాబట్టే జిల్లా లో ఉండబడే దళిత సమాజికవర్గాలు అంబెడ్కర్ వాదులు...ఇట్టి విషయాన్ని ఖండించాలి.



## ధాన్యం కొలుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 01 : అల్లూరి మహేందర్ రెడ్డి సింగల్ విండో మాజీ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు. ఇప్పటికీ పది రోజుల నుండి వడ్లు కటింగ్ ప్రారంభం అయ్యాయి కొనుగోలు కేంద్రాలలో వడ్లు పోసి రైతులు పడికాపు కాస్తున్నారు ఆలస్యం అయిన కొద్దీ ధాన్యం రాశులు ఎక్కువై ఇటు రైతులకు అటు కొనుగోలుదారులకు ఇబ్బందులు ఎక్కువ అయితాయి కాబట్టి తక్షణమే కొనుగోలు ప్రారంభించాలి అని ఎమ్మెల్యే గారు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు అని పేర్కొన్నారు




## బాలల పరిరక్షణకై గ్రామస్థాయిలో సమావేశం నిర్వహించిన సర్పంచ్ కందుకూరి గురువయ్య

హుజూర్నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి, సూర్యాపేట జిల్లా నవంబర్ 1 : మేళ్లచెరువు మండలం లో వెల్లటూరు గ్రామంలో కోదాడ ప్రాజెక్ట్ పరిధిలోని మహిళా శిశు సంక్షేమ శాఖ బాల రక్ష భవన్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కందుకూరి గురువయ్య అధ్యక్షతన మంగళవారం గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగింది గ్రామ స్థాయి పరిరక్షణ కమిటీ లో గ్రామ సర్పంచ్ మరియు వారి కమిటీ సభ్యులు అందరు కలిసి కమిటీ ఏర్పాటు దాని ఆవశ్యకత మరియు బాధ్యత,ఐసీపీఎస్ కార్యక్రమాలు,అనాధ బాలలు,బాలల సంక్షేమ కమిటీ ,బాలల దత్తత విధానం,బాలల సమస్యలు ,బాల కార్మకులు ,రక్షణ చర్యలు,బాల్య వివాహాలు, అధికారుల బాధ్యతలు, చైల్డ్ హెల్ప్ లైన్1098,బాలలపై వేధింపులు మొదలైన బాలలకు సంబంధించిన అంశాలను చర్చించడం జరిగింది. గ్రామల సర్పంచ్ కందుకూరి గురువయ్య డి.సి.పి.యు ప్రొటెక్షన్ ఆఫీసర్ షేక్ నాగుల్ మీరా అరుణ అంగన్వాడి టీచర్, గ్రామ పెద్దలు ,ఆశ వర్కర్స్, పొదుపు సంఘం వారు, గ్రామస్థాయి ప్రజా ప్రతినిదులు అధికారులు మరియు తల్లిదండ్రులు బాలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం కార్మికవర్గం పోరాటానికి సిద్ధం కావాలి

వార్త మిర్రర్, ప్రతినిధి, కోరుట్ల 1 : కార్మిక హక్కుల సాధనకై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్నది మొదటి సంఘం ఏఐటియుసి యే అని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు అన్నారు. ఏఐటియూసి 103వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోరుట్ల మున్సిపల్ కార్యాలయం మరియు సి. ప్రభాకర్ భవనం లో కార్మికులతో అరుణ పతాకంను ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న బొంబాయిలో స్థాపించబడిందన్నారు. ఆంగ్లేయులను మన దేశం నుండి తరిమి వేయడానికి జరిగిన స్వాతంత్ర పోరాటాల్లో కార్మికులు ముందుండి నడిచారన్నారు. కష్టించి పనిచేసే కార్మికులకు సంపదను సృష్టించే కార్మికులకు వారి కష్టానికి తగిన ప్రతిఫలం ఉండాలని హక్కుల సాధనకు ఏర్పాటు చేసి కార్మికులకు ఉద్యోగులకు కనీస వేతనాలు పోరాడే చట్టం తెచ్చిందన్నారు అలాగే 8 గంటల పని దినం కోసం బోనస్సు పిఎఫ్ కరువు బత్యం కనీస పెన్షన్ల కోసం పోరాడి సాధించబడిందన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను కుదిరించి నాలుగు కోట్లుగా విభజించి పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ ఎన్నికలలో కార్మికుల ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు. ఇటీవలే ఒరిస్సా రాష్ట్రంలో కాంట్రాక్టు



కార్మికులను పర్మినెంట్ చేసిన మాదిరిగా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇవ్వాలని పి ఆర్ సి బకాయిల డబ్బును వెంటనే కార్మికులకు అందించాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి ఉస్మాన్, అశోక్ ,గంగారం, గంగు, లక్ష్మణ్ ముత్తయ్య, సాయినాథ్, రమేష్ ,లచ్చయ్య , హమాలి మరియు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

# మద్యం మత్తులో భార్యను చంపిన భర్తను అరెస్టు చేసిన కోరుట్ల పోలీసులు




వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 1 : జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని యెకినపుర్ గ్రామంలో సొంత భార్యను హత్య చేసి ఆమె ఒంటి పైన ఉన్నబంగారు ఆభరణాలు తీసుకుని ఆమె మృత దేహాన్ని మూటగట్టి ఎస్సారెస్పీ కెనాల్ లో పడవేసి మాయం చేసిన కేసులో 2 గంటలలోనే అరెస్టు చేసి దొంగిలించిన బంగారు ఆభరణాలు స్వాధీన పరుచుకొని నిందితుని అరెస్టు చేసిన కోరుట్ల సిఐ రాజశేఖర్ రాజు మరియు కోరుట్ల పోలీసులు.కోరుట్ల మం. ఏకిన్పూర్ గ్రామానికి చెందిన ఎర్ర సుధీర్ అనే వ్యక్తి తేదీ 31-10-2022 రోజున ఉదయం పోలీస్ స్టేషన్ కి వచ్చి తాను తన స్నేహితుల యుక్తంగా గోవా కి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే సరికి తన తల్లి గంగరాజు ఇంటిలో లేకపోవడంతో తన తండ్రి మీద అనుమానం వున్నదని కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా హత్యా కేసుగా నమోదు చేసుకొని విచారణ జరిపి రెండు గంటలలో నిందుతుడు అయినట్టు వంటి ఎర్ర చంద్రయ్య తండ్రి పెద్ద గంగారం, వయసు 50 సంవత్సరాలు, కులం: మాదిగ గ్రామం ఏకిన్పూర్ అనునతడిని ఏకిన్పూర్ గ్రామా శివారులో కోరుట్ల సిఐ రాజశేఖర్ రాజు అరెస్ట్ చేశారు, నిందితునీ వాంగ్మూలం ప్రకారం నిందితుడు తాగుడుకు బానిసై తన భార్యతో గొడవపడి తేదీ :30-10-2022 రోజున తెల్లవారుజామున నాలుగు గంటలకు నిద్రిస్తున్న తన భార్యను నిందితుడు ఎర్ర చంద్రయ్య రోకలి బండతో మొహ%శీ% మీద కొట్టి చంపి తన వొంటిపై వున్నా బంగారు ఆభరణాలు దొంగిలించి ఆమె శవాన్ని ముఠా గట్టి యెకినపుర్ ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ లో పడవేసినాడని తెలుపగా వెంటనే కోరుట్ల సిఐ రాజశేఖర్ రాజు , ఎస్ ఐ లు సతీష్ , శ్యామరాజు మరియు సిబ్బంది రాజయ్య ,హలీం , రాజేశ్వర్ ,ఎల్లయ్య, విజయ్ లతో స్పెషల్ టీం ఏర్పాటు చేసి మృతురాలి శవాన్ని గురించి గాలింపు చర్యలు చేపట్టగా మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామా శివారులో గల శివగంగ వద్ద ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ లో మృతురాలి శవం దొరికినది. అట్టి శవంకు పంచనామా నిర్వహించి పోస్టమోర్టమ్ నిర్వహించి,నిందితుడు ఎర్ర చంద్రయ్య వద్ద నుండి మృతురాలి యొక్క బంగారు ఆభరణాలు అయినా పుస్తెల త్రాడు మరియు చెవి కమ్మలు స్వాధీనం చేసుకొని నిందుతున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు ఫిర్యాదు అందిన రెండు గంటలలోనే నిందితుడిని అరెస్ట్ చేసి మృతురాలి శవాన్ని మరియు ఆభరణాలను స్వాధీనం చేసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కోరుట్ల ఎస్ ఐ లు సతీష్ , శ్యామరాజ్ మరియు సిబ్బంది రాజయ్య,సురేష్ ,హలీం , రాజేశ్వర్ ,ఎల్లయ్య , విజయ్ లను అభినందించి రివార్డ్ గురించి ఉన్నత అధికారులకు నివేదించారు

# ముఖ్యమంత్రి కేసీఆర్...కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం



రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 01 : దశాబ్ద కాలం పైగా ఎల్బీనగర్ నియోజకవర్గం లో పెండింగ్ లో ఉన్న ఇళ్ల రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కారం అవుతున్నందున టిఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ మాజీ కార్పొరేటర్లు ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ సామ రమణ రెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం పలువురు కాలని వాసులతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ వైదేహి నగర్ , బి ఎన్ రెడ్డి నగర్, యస్ కె డి నగర్, శ్రీరామ్ నగర్, సాగర్ కాంప్లెక్స్, శ్రీపురం కాలనీ, సామ నగర్, విజయ నగర్ కాలనీ, సి బి ఐ కాలనీ, నాగోల్ డివిజన్ సాయి నగర్ కాలనీ, కో ఆపరేటివ్ బ్యాంక్ కాలనీ , అరుణోదయ నగర్ కాలనీ , జైపురి కాలనీ లలితా నగర్, ఈశ్వరపురి కాలనీ గణేష్ నగర్ కాలనీ మన్సూరాబాద్ డివిజన్ బాలాజీ నగర్ శ్రీరామా హిల్స్ పద్మావతి నగర్, వివేకానంద నగర్, రాగాల ఎనక్లేవ్ సి ఆర్ ఎనక్లేవ్, బ్యాంక్ కాలనీ కాస్మోపాలిటన్ కాలనీ కమలా నగర్, చంపాపేట డివిజన్ మారుతీ నగర్ ఈస్ట్ మారుతీ నగర్,రాజి రెడ్డి నగర్ కాలనీ, మాధవ నగర్, యస్ వి కాలనీ, శ్రీనిధి కాలనీ, హస్తినాపురం డివిజన్ జనార్దన్ రెడ్డి నగర్ కాలనీలలో గత దశాబ్ద కాలంపైగా పెండింగ్ లో ఇళ్ల స్థల రిజిస్ట్రేషన్, ఇండ్ల రిజిస్ట్రేషన్ సమస్యను పరిష్కరించినందుకు ముందుగా మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె సి ఆర్ మరియు మున్సిపల్ శాఖా మంత్రి కె టి ఆర్ ధన్యవాదములు. మరియు మేము ఎంతగానో రుణ పడి ఉంటాము. ఎల్బీనగర్ లోని ఇల్లు, ఇళ్ల స్థలాల పెండింగ్ రిజిస్ట్రేషన్ సమస్యపై ఒక నివేదిక తయారుచేయాలని ఆదేశించారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైదేహి నగర్ కాలనీ మాజీ ఉపాధ్యక్షులు బి.రాజేందర్ రెడ్డి,పి. వెంకయ్య, మహబూబ్ ఆలీ, పల్లె కృష్ణ గౌడ్, సరస్వతి, శేఖర్,ప్రశాంత్ గౌడ్ పద్మనాయీ కిషన్ గౌడ్ పద్మ,స్వప్న తదితరులు పాల్గొన్నారు

## తాళం పగలగొట్టి 8 తులాల బంగారు వస్తువులు ఐదున్నర లక్షల సొమ్మును దొంగిలించిన గుర్తు తెలియని దొంగలు సంఘటన స్థలాన్ని పరిశీలించిన సిఐ రామలింగారెడ్డి



హుజూర్ నగర్ నవంబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ పట్టణానికి చెందిన తమ్మన నాగేశ్వర రావు మంగళవారం ఉదయం 10.00 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి తన భర్య సుజతను పట్టణంలోనే వయసు ముత్యాలమ్మ గుడి వద్ద గల సాయి బాబా గుడికి పూజ నిమిత్తం వెళ్లితన భార్యను అక్కడే దించి 11.30 గంట లపుడు ఇంటికి వచ్చి చూడగా ఎవరో గుర్తు తెలియని దొంగలు తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువా కప్ బోర్డ్ పగలగొట్టి అందులో ఉన్న 8 తులాల విలువ గల చంద్రహారం, నల్లపూసల గొలుసు రెండు ఉంగరాలు చెవుల దిద్దులు లాకెట్ మరియు ఐదున్నర లక్షల నగదు దొంగలించి కెళ్ళినారని పోలీసులకు పిర్యాదు చేయగా హెడ్ కానిస్టేబుల్ కె. శ్రీనివాస్ రెడ్డి కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు సంఘటనా స్థలాన్ని సీఐ వై.రామలింగారెడ్డి పరిశీలించి పరిశోధన ప్రారంభించినారు.



## బాల్య మిత్రునీ కుటుంబానికి అండగా చిన్ననాటి మిత్రులు

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 1 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన ఆమనగల్ నివాసి గుర్రం దేవేందర్ .ఆర్ ఎం పి. డాక్టర్ కుటుంబానికి ఆసరాగా 1998-99 జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ఆమనగల్ బాల్య మిత్రులు హైదరాబాద్ ఉప్పల్ లో దేవేందర్ నివాసం కి వెళ్లి దేవేందర్ కుటుంబానికి పరామర్శించి యాభై వి వేల రూపాయలు నగదు ఇచ్చి వారికీ మనోధైర్యం చెప్పడం జరిగింది దేవేందర్ కు భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు ఈ కార్యక్రమంలో పెరికేటి కోటయ్య , సయ్యద్ షరీఫ్ మద్దూరి శ్రీను ఏలే శ్రీను వేణు బాలస్వామి తదితరులు పాల్గొనడం జరిగింది



## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

తల్లకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 1 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెంకటాపూర్ తండా గ్రామపంచాయతీలో ఇటీవల మరణించిన బురిగళ్ళ కిష్టమ్మ గ్రామ సర్పంచ్ జగ్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఇన్ఫర్మేషన్ ఇవ్వడం ద్వారా వెంటనే స్పందించి వాళ్ళ కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలుపుతూ 5000 రూపాయలు ఆర్థిక సాయం వాళ్ళ భర్త బురిగళ్ళ మైసయ్య కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వీరన్న పల్లి సర్పంచ్ నాగమణి లింగన్ గౌడ్ గౌరిపల్లి సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్ జంగారెడ్డి పల్లి సర్పంచ్ వరలక్ష్మి రాజేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ మేక భరత్ రెడ్డి బోయ కిషన్ మిన్నాల వినయ్ ఆర్ లక్ష్మణ్ ఉపసర్పంచ్ లక్కీ మాజీ ఎంపీటీసీ నర్సమ్మ జి తిరుపతి ఎండి గౌస్ శ్రీనివాస్ రెడ్డి రమేష్ శ్రీశైలం శ్రీను గౌస్ తదితరులు పాల్గొన్నారు